తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 30 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# మైనర్ పిల్లలను కొనడం, అమ్మడం, దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం

## నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్




**నల్గొండ, అక్టోబర్ 29 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లాలో మానవత్వాన్ని సిగ్గుతో తలదించుకునే ఘోర సంఘటన వెలుగులోకి వచ్చింది. కేవలం డబ్బు కోసం పసిపాపలను అక్రమంగా అమ్మడం, కొనడం, దత్తత తీసుకోవడం వంటి చట్టవ్యతిరేక చర్యల్లో పాల్గొన్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో ఒక మహిళా వైద్యురాలు, ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. రెండు వేర్వేరు కేసుల్లో పది రోజుల పాపను, 21 రోజుల బాబును పోలీసులు సురక్షితంగా రక్షించి శిశు గృహానికి తరలించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరగగా, నల్గొండ వన్‌టౌన్, టూటౌన్ పోలీసులు, ఐసిడీఎస్ అధికారులు సమన్వయంతో 24 గంటల్లోపే నిందితులను పట్టుకుని రిమాండ్‌కు పంపారు.మొదటి కేసు వివరాలు (10 రోజుల పాప అక్రమ దత్తత)
కేసు నంబర్:nr.Wú 313/2025 ? నల్గొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్నిందితులు:వివరాలు
o1: కుర్ర బాబు (తండ్రి, ఎల్లాపురం, సాగర్ మండలం)o2, o3: కదలి సాంబమూర్తి, రజిత (ఏలూరు, పిల్లలు లేని దంపతులు)
o4: డాక్టర్ శాంతి ప్రియా (హాలియాలో నిర్మల ఆసుపత్రి, డ్యూటీ డాక్టర్)కుర్ర బాబు భార్య పార్వతికి ఆడపిల్ల పుట్టడంతో, దాన్ని పోషించడం భారమని భావించి ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ శాంతి ప్రియకు విషయం తెలిపాడు. ఆమె మధ్యవర్తిత్వం వహించి ఏలూరుకు చెందిన సాంబమూర్తి దంపతులకు ?2.30 లక్షలకు పాపను అక్రమంగా దత్తత ఇచ్చారు. పోలీసులు ఈ నిందితులను పట్టుకుని 20 వేల రూపాయల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, దత్తత ఒప్పంద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.
రెండవ కేసు వివరాలు (21 రోజుల బాబు
కేసు నంబర్: అతీ.ఔనీ: 389/2025 ? నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్
నిందితులు:
o1, o2: ఒర్సు శ్రీను, మమత (బాబు తల్లిదండ్రులు ? పరారీలో)
o3: ఒర్సు శ్రీను (మధ్యవర్తి)
o4, o5: వేముల నాగరాజు, సువర్ణ (కొనుగోలు చేసిన దంపతులు)
ఒడిశాకు చెందిన దంపతులు తమ పుట్టిన మగబిడ్డను ?4.5 లక్షలకు కనగల్ మండలానికి చెందిన నాగరాజు, సువర్ణ దంపతులకు అమ్మినట్టు విచారణలో తేలింది. పోలీసులు బాబును సురక్షితంగా రెస్క్యూ చేసి శిశు గృహానికి తరలించారు.
జిల్లా ఎస్పీ శరత్ పవార్ ఆదేశాలతో డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదులు, గోపాలరావు, ఐసిడీఎస్ సూపర్వైజర్ సరస్వతి తదితరులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు.
జిల్లా ఎస్పీ శరత్ పవార్ హెచ్చరించారు
మైనర్ పిల్లలను కొనడం, అమ్మడం, దత్తత తీసుకోవడం లేదా మధ్యవర్తిత్వం చేయడం తీవ్రమైన నేరం. ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు లేదా ఐసిడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి," అని ఎస్పీ శరత్ పవార్ హెచ్చరించారు.ఈ కేసులను వేగంగా ఛేదించి రెండు పసి ప్రాణాలను రక్షించిన డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, డీసీపీఓ గణేష్, డబ్ల్యుఓ కృష్ణవేణి, సూపర్వైజర్ సరస్వతి తదితర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# మొంథా తుఫాన్ తో అతలాకుతలమైన అన్నదాతలు..

## చేతికొచ్చిన వరి, పత్తి పంటలు వర్షార్పణం..

**కనగల్, అక్టోబర్ 30 (జనంసాక్షి)**
రాత్రనక, పగలనక, ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు తమ కళ్ళముందే రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నమొంథా తుఫాన్ కారణంగా చేతికి వచ్చిన వరి, పత్తి పంటలు నీట మునిగి వరదలో కొట్టుకుపోతుంటే అది చూసి రైతులు గుండెలు బాదుకుంటూ బోరున విలపిస్తున్నారు. కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం రాశులను ఎండబెట్టుకోలేక, పంటలను కోయించుకోలేక రైతుల బాధలు వర్ణాతీతం. కూలీల కొరతతో సమయానికి పత్తి పంటను ఏరలేక సేనుపైన తడిసి, మొలికెత్తిన తెల్ల బంగారం నేలపలయ్యింది. వాతావరణ ప్రభావంతో పత్తి చేను ఏపుగా ఎదగలేక ఎదిగిన చేను ఎర్రబారి పంటలపై సుడిదోమ, లద్దె పురుగు, ఆకుతోలుచు పురుగు, పలు రకాల కీటకాలు వాలి పంటలను సర్వనాశనం చేశాయి.

**తేమ తో సంబంధం లేకుండా తడిసిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి:రైతు కట్ట ఉషయ్య**

అకాల వర్షాల కారణంగా తడిసి ముద్దయిన పత్తిని, తడిసి, మొలకెత్తిన వరి ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం పంటలకు ప్రకటించిన మద్దతు ధరను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సమన్వయ సమితి సభ్యుడు కట్ట ఊశయ్యడిమాండ్ చేశారు.

# పేదోళ్ల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలం లో విస్తృత పర్యటన..
- మద్దెల కుమారస్వామి మృత దేహానికి నివాళులు, కుటుంబానికి పరామర్శ..
- రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడల ఏర్పాట్లు పరిశీలన.. అధికారులతో సమీక్ష..
- రైతులతో కలిసి ధాన్యం ఆరబోత యంత్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే.
- కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.. మెనూ అమలుపై విద్యార్థుల నుంచి ఆరా..
- సీతంపేట, బోటిగూడెం గ్రామాల నుండి 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక..
- 27 మంది లబ్దిదారులకు రూ 27,00,430 విలువ గల చెక్కులు పంపిణీ..



**పినపాక, అక్టోబర్ 29 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అమలులో భాగంగా సంక్షేమ పథ కాలను ప్రతి పేద ఇంటికి చేరవేస్తోందని, పేదోళ్ల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇల్లు ప్రత్యేకంగా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించిన

మిగతా 2లో

# మేజర్ కాలువా..? కాదు కాదు..మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం రహదారి..!



పి.ఏ.పల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం రహదారి మేజర్ కాలువను తలపిస్తుంది.ఇటీవల కార్యాలయం గేటు,లోపలికి వెళ్లడానికి పెట్టిన గ్రిల్స్ కొద్దిమేర ఎత్తు పెంచడంతో వర్షపు నీరు పడి రోడ్డు పైనే నిలుస్తుంది. దీంతో ఆరోగ్య కేంద్రం,కోపరేటివ్ సొసైటీకి వెళ్లడానికి వెళ్లే రోగులు,రైతులు మరియు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. **జనంసాక్షి , పి.ఏ.పల్లి**

# పేదోళ్ళ ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మల్లారం గ్రామానికి చెందిన మద్దెల కుమారస్వామి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడల సమాఖ్య అండర్ 17 క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లను ముమ్మరం చేయాలని, శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలు పై సూచనలు చేశారు. అనంతరం ఏడుళ్ల బయ్యారం గ్రామంలో గంగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అనే రైతు నూతనంగా తీసుకొచ్చిన పచ్చి వరి ధాన్యాన్ని గంటల వ్యవధిలో ఆరబెట్టే యంత్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. రైతులు సద్వినియోగం చేసుకుని, భారీ వర్షాలకు, మొంత తుఫాన్ నుంచి పంటలు కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి లోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం సమక్షంలో సీతంపేట, బోటుగూడెం గ్రామాల నుంచి సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పినపాక మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 27 మంది లబ్ధిదారులకు రూ 27,00,430 లక్షల విలువ గల చెక్కులు అందించి, ప్రభుత్వం అందించిన సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేదల ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి, రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో పోటు సంకీర్త్, ఎంపీఓ కే వెంకటేశ్వరరావు, ఎంఈఓ కే నాగయ్య, పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు తోలం కళ్యాణి, కొరసా కృష్ణంరాజు, పోతినేని శివశంకర్, మాజీ ఎంపిటిసి పొనగంటి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి జి శ్రీనివాస్ రెడ్డి, దాట్లరాజేష్, బోడ రమేష్, ఉడుముల రవీందర్ రెడ్డి, కొండేరు సంపత్, బండారు సాంబ, కృష్ణమూర్తి, ఆరె నవీన్, కొడెం రామ్మోహన్, బిళ్ళం సాంబశివరావు, కేతా ప్రసాద్, పిట్టల సురేష్, మద్దెల సమ్మయ్య, తోలెం అర్జున్, పొనగంటి శ్రీను, సింహాద్రి మనోజ్, చీకటి సత్యనారాయణ, బుచ్చిబాబు, బతకయ్య, వార శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు ఉక్కిరిబిక్కిరి

- లోతట్టు ప్రాంతాల వారిని గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్



**హుజూర్ నగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ ప్రభావంతో నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వానల వలన రైతులు, సామాన్య ప్రజలు చాలా రకాల అవస్థలు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం రాబోయే రెండు, మూడు రోజులు ఉంటుంది. కావున అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ప్రారంభించాలని దానిలో భాగంగా వెంటనే పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాలలో, శిథిలావస్థ ఇండ్లలో ఉంటున్నటువంటి ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి వారికి వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా చెరువులు, వాగులు పొంగుతున్నవి రైతులని అప్రమత్తం చేసి వారిని పొలాల వైపుకు వెళ్లకుండా చూడాలని, వీటితో పాటు మండల స్థాయిలో కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజలు ఫోన్ చేస్తే సహాయం అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఈ రెండు రోజులు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన సదస్సును జయప్రదం చేయాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఉద్యమంలో భాగంగా నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, జనసమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.దశాబ్దాల పాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం భౌతిక సరిహద్దులు, తెలంగాణ ఆధిపత్య శక్తులకు అధికారం కట్టబెట్టడం కొరకు కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వ సాధనకు అని అన్నారు.సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణంతో పాటు సంపద,విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు అందరికీ అందించుట కొరకు అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా బీసీలకు ఉన్న రిజర్వేషన్ తగ్గించిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని,అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించాయన్నారు.బీజేపీ ద్వంద వైఖరిని విడనాడి పార్లమెంట్ లో తక్షణమే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ ప్రక్రియ ద్వారా మాత్రమే జరుగుతుందని,ఆ ప్రక్రియను చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్, కార్యదర్శి భాషబోయిన వేణు, రాజు, పట్టణ మైనార్టీ సెల్ కన్వీనర్ ఫర్యుద్దీన్, మునీష్ నాయుడు, ప్రవీణ్, విష్ణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి నదిలో మాజీ మంత్రి ఆర్డీఆర్ అస్థికలు నిమజ్జనం

**సూర్యాపేట (జనంసాక్షి):** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను గోదావరి నదిలో ఆర్డీఆర్ కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు.బుధవారం భద్రాచలం క్షేత్రంలో గోదావరి నదిలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఆర్ సోదరులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ దెబ్బతో రైతన్న విలవిల

- తుఫానుతో పంటలు ఆగమాగం
- నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35వేలు నష్టపరిహారం చెల్లించాలి
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** మొంథా తుఫానుతో పంటలు ఆగమాగం అయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన ప్రతి ఎకరాకు 35వేల నష్ట పరిహారం చెల్లించా లని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్ నగర్ పరిసర ప్రాంతాల్లో, మండలం లోని లక్కవరం, అనుముల గూడెం ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగిన, నేలమట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజా సంఘాల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాం గం అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేం దుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15, 20 రోజుల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫానుతో రైతు ఆశలు నీరుగారిపోయాయ న్నారు. రైతాంగం ఆవేదన తీర్చలేనిదని వెంటనే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన, పడిపోయిన పంట పొలాలను పరిశీలించి సర్వేనెంబర్ వారిగా, రైతుల వారీగా పేర్లను నమోదుచేసి, నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి, జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఐకెపి కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట పొలాలను పరిశీలించిన వారిలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళీ, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ, రైతు సంగం నాయకులు చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, నకినబోయిన శంభయ్య, కుక్కడపు వెంకన్న, కుక్కడపు గోవిందు, నకినబోయిన కోటేశ్వరరావు, పంగా వెంకటి, గుగ్గిళ్ళ నరసింహారావు, ముసిని శంభయ్య, రైతులు బొమ్మగాని సైదులు, సామల లక్ష్మారెడ్డి, నకినబోయిన శంకర్ తదితరులు ఉన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్ రైతన్న కుదేలు

**కోదాడ,( జనంసాక్షి):**
మొంథా తుఫాన్ ఎఫెక్ట్ వలన కోదాడ పరిసర గ్రామాలలో పంట నష్టం భారీగా ఉండే అవకాశం ఉంది. 20 రోజులలో పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ ఎఫెక్ట్ భారీ వర్షం వలన పంట పొలాలు భారీగా దెబ్బతిని రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారు. అనేక గ్రామాలలో రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేశారు. పంట గింజగా మారే దశలో ఉంది. వర్షపు నీరు చేరి పంట తాలుగా మారి దిగుబడి తగ్గనుంది . పలుచోట్ల వరి కంకులు నేలకు వాలినాయి. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## కలెక్టరేట్ లో గ్రీవెన్స్ రద్దు-పాఠశాలలకు సెలవు



ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు జిల్లా కలెక్టర్ ఎం. హన్మంత రావుభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమం ను రద్దు చేయడం జరిగిందని యాద్రాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా లోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్ ను రద్దు చేయడం జరిగిందని, తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతధంగా ఉంటుందని అన్నారు.భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తేది 30/10/2025 ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించనైనది.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కొండ అశోక్

**భువనగిరి, అక్టోబర్ 29(జనంసాక్షి)**
కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలోజరగగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండ అశోక్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పొందాల మైసయ్య , మచ్చ భాస్కర్ , రాంపల్లి సోములు , మట్ట బాలరాజు, రంగ కొండల్ , గడ్డమీది సోములు లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని కొండా అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని చెట్లను ఎక్కేటప్పుడు ప్రమాదం జరిగి అనేక కుటుంబాలు తమ ఇంటి పెద్దదిక్కునే కోల్పోతున్నారని దీనితో ఆ కుటుంబమే ఆగమైపోతుందిన ఆవేదన వెలిబుచ్చారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారని ప్రభుత్వము వీరికి ఇస్తామన్న ఎక్స్గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు అందరికీ అందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు నిధులు కేటాయించి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, నందనం గ్రామంలో నిర్మించిన నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములలో తాటి, ఈత చెట్లను నాటి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రానున్న కాలంలో సంఘము ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.



# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై బి. ప్రవీణ్ కుమార్

**మునగాల, అక్టోబర్ 29(జనంసాక్షి):**
మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దన్నారు. గ్రామాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని, కొందరు యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులకు సంప్రదించాలని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. మూడు రోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు పంపవద్దని,



గ్రామాల్లో ఇండ్ల వద్ద కరెంటు వైర్లకు తాకవద్దని గుర్తు చేశారు.

# రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే

## ఎల్ఐసి ని ప్రైవేట్ కార్పొరేట్ అదానీకి అప్పగించిన కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

## మోనీతా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**భువనగిరి, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసిలో ఉన్న రూ.33 వేల కోట్ల ప్రజల బీమా సొమ్మును ఆదానీ కంపెనీకి కట్టబెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగ వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు. సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్ఐసి అనేది కోట్లాది ప్రజల నమ్మకానికి ప్రతీక. ఈ సంస్థను ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వదిలేయడం అంటే ప్రజల భవిష్యత్తుతో ఆటలాడటమే. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు బహుమతిగా ఇస్తూ, ప్రజా రంగ సంస్థలను క్రమంగా బలహీనపరుస్తోంది అని, ప్రభుత్వం నిర్ణయాని వ్యతిరేకిస్తూ ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వేదికగా డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఖమ్మంకు తరలిరావాలని పిలుపునిచ్చారు.
సిపిఐ 100 సంవత్సరాల ప్రస్థా నంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందని, దేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర భాగం నిలిచిందని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆర్.ఆర్.ఆర్ లో



భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని, బీసీ రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని, వాతావరణం లో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యం, పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. వరి,పత్తి తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వరి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి రైతులకు సరైన వసతులు కల్పించాలని ప్రభుత్వాని కోరారు. అదేవిదంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగోని గాలయ్య, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు గాదెగాని మాణిక్యం, అన్నెపు వెంకట్, కల్లేపల్లి మహేందర్, రేకల శ్రీనివాస్, దాసరి లక్ష్మయ్య, గోరేటి రాములు, బబ్బూరి శ్రీధర్, ఆలేటి బాలరాజు, ఇంజ హేమలత, వడ్లకొండ భరతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ షిరిడి సాయి మందిరం 20వ వార్షికోత్సవం

**హాలియా, అక్టోబర్ 29 (జనంసాక్షి):**
శ్రీ షిరిడి సాయి మందిరం 20వ వార్షికోత్సవ మహోత్సవం గురువారం ఘనంగా జరగనుంది. ఉదయం ప్రత్యేక పూజలు, సాయిబాబా అక్షర పారాయణం, సాయినాధుని భజనలు, సాయిబాబా అలంకరణ, అన్నదానం, గోసేవ వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఉదయం 4.30లకు కాగడ హారతి, 5.30లకు బాబా వారికి 108 కలశాలతో అభిషేకం, చందనోత్సవము, 9:30లకుసంస్థాన్ హారతి, 10.00లకు ధునిపూజ,10.30: సామూహిక భజన కార్యక్రమము, 12.00 మధ్యాహ్న హారతి, 12.30 మహా అన్నదానము, సా గం4:00 లకు సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము,4:30 నిమిషాలకు పురవీధులలో అంగరంగ వైభవముగా దేదీప్యమానముగా శ్రీ షిరిడిసాయినాధుని శోభాయాత్ర వల్లకీసేవ, పల్లకీ సేవలో పాల్గొను మహిళలకు 21 మందికి బాబా వారి వస్త్రాలు డ్రా తీసి ఇవ్వబడునని, రాత్రి 9.00లకుబ్రాహ్మణ ఆశీర్వచనం, షేజ్ హారతి నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తేలపోలు శేఖర్, సభ్యులు సక్రు నాయక్, శివకుమార్ తదితర ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



జనంసాక్షి

# ఖాసీంకు ఆర్థిక సాయం..

## అండగా మిత్రులు , సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు





**బూర్గంపహాడ్ అక్టోబర్ 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంకు చెందిన నిరుపేద ఎస్.కె ఖాసీం అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో ఉన్న తనకు వైద్య ఖర్చుల నిమిత్తం అంజనాపురం గ్రామానికి చెందిన ఖాసీం మిత్రులు, సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు తుళ్ళిబేళ్ల సునీత బాధితుడు ఖాసీం కు రూ. 18,500 ఆర్థిక సాయం అందజేశారు. ఖాసీం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిరుపేదలైన బాధిత కుటుంబానికి వైద్య ఖర్చులు భారమై బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంజనాపురం గ్రామానికి చెందిన ఖాసిం మిత్రులు రూ.12000, సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సునీత రూ. 6500 మొత్తం 18500 రూపాయలను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులకి అందజేసి ఖాసిం ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు తుల్లుబెళ్ళ సునీత, తేజవత్ గాంధీ, బాణావత్ అశోక్ కుమార్, భూక్యా ఆనందరావు, భూక్యా హేంలాల్, బాణావత్ పంతులు, బోడా అశోక్, బోడా దిలీప్, తేజావత్ భాస్కరరావు, సంపత్ లు ఉన్నారు.

# ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

## మున్సిపల్ కమీషనర్ నాగరాజు



**అశ్వరావుపేట అక్టోబర్ 29,(జనంసాక్షి):** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల అద్యక్షులు, కుల సంఘాల అధ్యక్షులు మీ యొక్క పార్టీలకు చెందిన కార్యకలాపాల నిమిత్తం చేపట్టే ప్రచారాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. పార్టీ, కుల సంఘాల కు చెందిన కార్యకలాపాల నిమిత్తం పురపాలక సంఘం అశ్వారావుపేట పరిధిలో ఎటువంటి అనుమతి లేకుండా పార్టీ/కుల పోస్టర్లు అంటించడం గాని పార్టీ/కుల జెండాలు కట్టడం గాని పార్టీ/కులాల కి చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గాని పురపాలక సంఘం అశ్వారావుపేట కమిషనర్ అనుమతి లేకుండా పైన ఉదాహ రించిన వాటిని అంటిచడం గాని పెట్టడం గాని ఏర్పాటు వేయటం గాని చేయరాదని హెచ్చరించారు. అనుమతి లేకుండా పార్టీ కార్యకలాపాలకు చెందిన పోస్టర్స్ అంటించడం గాని ఉంచడం గాని,కట్టడం గాని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గాని చేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అకాల వర్షంతో నేలకొరిగిన వరి పైరు..



నేరేడుచర్ల (జనంసాక్షి) : .పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాలు రైతులకు అపార నష్టం కలిగిస్తుంది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులకు తీవ్ర కష్టాల పాలవుతున్నారు.

నేలకొరిగిన వరి పైరు..

మొంథా తుపాన్ ప్రభావం రెండు ,మూడు రోజులుగా ఈదురుగాలులతో కురుస్తున్న వర్షాలకు వరిపైరు నేలకొరిగింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.పది రోజుల్లో చేతికి వచ్చే పంట నేలకొరవడంతో రైతులు బోరున విలిపిస్తున్నారు.నేలకొరిగిన పంటను కటింగ్ సమయంలో హార్వెస్టర్ కు ఎక్కువ సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇటు పంటను వర్ష ప్రభావం నుంచి కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు.

అకాల వర్షం.అపార నష్టం...

మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం రైతుల కంట కన్నీరు మిగిల్చింది.కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగి,కోత చేసిన ధాన్యం కుప్పలు అకాల వర్షానికి తడిసి ముద్దైంది.ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా అకాల వర్షం వల్ల నష్టం మిగిలిందని నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.అకాల వర్షంతో తడిసిన పంటలను ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అకాల వర్షం అపార నష్టం



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 29 (జనంసాక్షి)** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే దశలో తూఫాన్ దాటికీ నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మెంథా తూఫాన్ దాటికి మండలంలో పలు గ్రామాల్లో వరి పంట నెలకు వరిగి పోయింది.రాజపురం గ్రామంలో కొత్త రకం వరి పంట సాగు చేసి అధిక దిగుబడి వస్తుంది అనే ఆశలో వున్న రైతులకు అకాల తూఫాన్ దాటికి వరి పంట అంత నేలకు వరిగి పడిపోయింది.ఎకరానికి సుమారు పది నుండి పదిహేను బస్తాలు వరకు పంట నష్టం వస్తుంది అని వెంటనే వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం నుండి పంట నష్టం వచ్చే విధంగా చూడాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్



**భువనగిరి, అక్టోబర్ 29 (జనంసాక్షి)** మొంథా తుఫాను కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరెంట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లను తాకకుండా ఉండాలని, మ్యాన్ హోల్స్, డ్రైనేజీలను చూసుకుని నడవలని,ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకుండా ఉండాలని,వ్యవసాయ, తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్త ఉండాలని,పాత గోడలు, పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాలని,అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని అన్నారు. సహాయక చర్యలు చేపట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే అకాల వర్షం తోటి వరి, పత్తి అధికంగా నష్టం అవుతుంది కావున ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞాపన చేస్తున్నామని తెలిపారు.

# 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక జేఏసీ తోనే జరపాలి

- 13వ వేతన ఎల్ టిఏ పెండింగ్ సమస్యలు పరిష్కారదిశగా చర్యలు తీసుకోవాలి
- జాయింట్ లేబర్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులకు వినతి



**బూర్గంపహాడ్ అక్టోబర్ 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి పిఎస్పిడి లో త్వరలో జరగబోయే 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ తోనే జరిపించాలని వరంగల్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి రాజేంద్రప్రసాద్, ఖమ్మం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి లకు బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కాంట్రాక్టు కార్మికుల జేఏసీ అందించారు. 13వ వేతన ఒప్పందం ఎల్ టిఏ పెండింగ్ కాపీని పెండింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత 13వ వేతన ఒప్పందాలలో తమకు అవసరమైన వేతనాలు తమ సమస్యలపై పూర్తిస్థాయిలో పట్టించుకోలేదని తెలియజేశారు. తమకు రావలసిన న్యాయమైన తమ సంక్షేమం వేతనాలు ఆశించిన స్థాయిలో ఇవ్వలేదని వివరించారు. ప్రస్తుత గుర్తింపు సంఘానికి తమకు ఎటువంటి సంబంధం లేదని 13వ వేతన ఎల్ టి ఏ కాపీ గుర్తింపు సంఘాన్ని అడిగిన యాజమాన్యాన్ని అడిగిన తమకు ఇవ్వలేదని 13వ వేతన ఒప్పందం సమస్యలే పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించలేదని, తాము జేఏసీగా ఏర్పడి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసమే వినతి పత్రాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. సుమారు 2000 మంది కాంట్రాక్ట్ కార్మికుల సంతకాల సేకరణతో వినతిపత్రం అందించామని, 14వ వేతన ఒప్పందం తమ సమక్షంలో జరగాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, సభ్యులు వీరన్న, సతీష్, వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ఆపదలో ఉన్న వారిని కాపాడదాం

## డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు

**హుజూర్ నగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి వారిని కాపాడాలని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ హాస్పిటల్ చేరడంతో డాక్టర్ రక్త పరీక్షలు చేసి రక్తం తక్కువగా ఉంది రక్తం ఎక్కించాలని చెప్పడంతో పట్టణంలో ఉన్న డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి బాధితులు ఫోన్ చేయటంతో వెంటనే మాదాస్ శశితో ఫోన్లో మాట్లాడి వెంటనే కోదాడ బ్లడ్ బ్యాంక్ పంపించి బి పాజిటివ్ రక్తం ఇప్పించారు. మనమిచ్చే రక్తం మరొకరికి జీవితం రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దాం అన్నారు. రక్తదానం చేస్తే %-% ప్రాణదానం చేసినట్టే అన్నారు. డిఎస్ఆర్ ట్రస్ట్ తరఫున శశి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి

## ○ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి..
## ○ రూరల్ మండలం ముత్తగూడెంలో ఎం.ఎల్.ఎస్.పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్..



**ఖమ్మం రూరల్,అక్టోబర్ 29 (జనంసాక్షి) :** ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డులో ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**చౌటుప్పల్ అక్టోబర్ 29 (జనం సాక్షి):** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కైతపురం గ్రామానికి చెందిన జి.ముత్యాలు (59) ఈనెల 26న తన మోటారు సైకిల్‌ను విజయవాడ రోడ్డులో గల రాజస్థాన్ దాబా వద్ద నిలిపి, దానికి ఎదురుగా ఉన్న పాత ఇనుప సామాన్ల దుకాణానికి పాల ప్యాకెట్ ఇచ్చేందుకు వెళ్లారు.పని ముగించుకొని తిరిగి నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా,విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఆయన్ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ముత్యాలకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు బుధవారం ముత్యాలు కుమారుడు దినేష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సైకృష్ణ మాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వరద కాలువ గండితో నీట మునిగిన బత్తాయి తోటలు

**హాలియా, అక్టోబర్ 29 జనంసాక్షి:** అనుముల మండలం ఈశ్వర్‌నగర్ సమీపంలోని వరద కాలువ కింద ఉన్న డి-8 మైనర్ కాలువకు భారీ వర్షాల కారణంగా గండి పడింది. దీంతో కాలువ సమీపంలో ఉన్న మల్ రెడ్డి జనార్దన్‌రెడ్డి తోపాటు పలు రైతుల బత్తాయి తోటలు నీటమునిగాయి.రోజుల తరబడి వరద కాలువ నీళ్లు బత్తాయి తోటల్లో నిల్వ ఉండడంతో చెట్లు నీటి ఊట పట్టి తోటలు ధ్వంసమవుతున్నాయి. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తమకు భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. అనుముల శివారులో మల్ రెడ్డి జనార్దన్‌రెడ్డి బత్తాయి తోటవరకూ మైనర్ కాలువ తీయడం వల్ల నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో, వరద కాలువ నీరు తోటల మీదుగా ప్రవహిస్తోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈశ్వర్‌నగర్ సమీపంలో వరద కాలువకు పడిన గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అలాగే పెద్దగూడెం సమీపంలో ఈనెల 14న వరద కాలువకు గండి పడినప్పటికీ పూడ్చకపోవడంతో, తాజా వర్షాల కారణంగా రైతుల తోటల మీదుగా భారీగా నీరు ప్రవహించి మరింత నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# లంకాసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి)**

పెనుబల్లి మండల పరిధిలోని లంకసాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను బుధవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తొ కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లోని వరద పరిస్థితులు, నీటి నిల్వ స్థాయిలుపరిశీలించారు, ప్రవాహ నియంత్రణ వ్యవస్థలు, భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను ఈ సందర్బంగా విశ్లేషించారు,కార్యక్రమం లొ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నేల కొరిగిన పంటలు

## పంట నష్టాలతో ఆందోళన చెందుతున్న రైతులు



**టేకులపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముంధా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాల మూలంగా టేకులపల్లి మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతూ లో లెవల్ చప్టాలు మీదుగా ప్రవహించడంతో మండలంలోని పలు గ్రామాలలో రాకపోకలు మూతపడ్డాయి. రోల్లపాడు, మద్రాస్ తండా, సంపత్ నగర్, తూర్పు గూడెం సమీపంలో గల లో లెవెల్ వంతెనలపై నుండి వరద ఉధృతి పెరిగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి.చేతికి వచ్చిన పత్తి, వరి, మిర్చి పంటలు నేలకొరిగాయి. ఇప్పటికే పత్తి పంట చేతికొచ్చి తడిసి ముద్దవ్వగా ఆ పత్తి తీయడానికి కూలీల ఖర్చులకు సరిపోలేదు. కాస్త మిగిలిన కాపు ఖర్చులు వెళ్తాయేమో అనుకుంటే ఆ కాస్త పంట పూర్తిగా దెబ్బ తిన్నది. టేకులపల్లి మండలంలో ప్రధానంగా వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి తోపాటు వరి పంట రైతులు ఎక్కువగా సాగు చేస్తుంటారు.తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లింది. అసలే ఈ ఏడాది అతివృష్టి మూలాన వ్యవసాయం అంతంతమాత్రంగా సాగుతున్న నేపథ్యంలో గిట్టుబాటు ధరలు లేక, పంటలకు అనేక రకాల చీడపీడలు ఆశించి క్రిమిసంహారక మందులు పిచికారి చేయడానికి అందిన కాడ వడ్డీలకు తీసుకువచ్చి అధిక పెట్టుబడులతో నష్టపరుస్తుంటే, ఒకవైపు పెట్టుబడులతో అప్పులు పెరిగి రైతులు ఆందోళన చెందుతుంటే, ప్రస్తుతం తుఫాన్ దెబ్బకు ఉన్న ఆశలు కాస్త ఆశలు చల్లా చెదురై రైతులు విలవిలలాడుతున్నారు. ఇప్పుడే కాస్త ఏపుగా ఎదుగుతున్న మిర్చి పంట గాలులతో వర్షం రావడంతో నేలపై పరిచినట్లయితే, వరి పంట పరిస్థితి మరి దారుణంగా ఉంది. ఇప్పటికే పత్తి పంటతో రైతులు పూర్తిగా నష్టపోయి దిగాలు చెందుతుంటే, మిగిలిన పంటలు కూడా తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో రైతులను గిట్టుబాటు ధరలతో పాటు, పంట నష్టపరిహారాలతో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోరింట్ల



**చర్ల జనంసాక్షి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ రి.నం.500/82 యెక్క నూతన కమిటీ ఎన్నిక శేషగిరి భవన్, కొత్తగూడెం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ కొమరవెల్లి రవీందర్ మరియు జిల్లా నాయి బ్రాహ్మణులందరి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాష. ఇతర పుర ప్రముఖులు, బిసి సంక్షేమ సంఘం ప్రతినిధులు హాజర య్యారు. నూతన కమిటీ ఎన్నికలో భాగం గా జిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా రాచకొండ నాగేశ్వరరావు, 2012 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సేవలు అందించిన గోరింట్ల వెంకటేశ్వర రావు(చర్ల) ను వర్కింగ్ ప్రెసిడెంటుగా, గౌరవ అధ్యక్షులు గా తూముల శ్రీనివాస్, మల్లెల నరసింహా రావు ఇతర సభ్యులు వివిధ హెూదాలలో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ముఖ్య అతిథిగా హాజరైనా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ "అందరం ఐక్యంగా ఉండాలని, నిస్వార్థంగా పనిచేసే సామాజికవర్గం నాయి బ్రాహ్మణులని" అన్నారు. "నాయి బ్రాహ్మణులందరీ సంక్షేమం దృష్ట్యా ధన్వంతరి నాయిబ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమ భవనం కొరకు తన స్వంత నిధుల నుండి రూ. 25,00,000/- ను మంజూరు" చేశానని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ "నాయి బ్రాహ్మణులందరికీ ఫెడరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో మాట్లాడాలని, ముఖ్యమంత్రివర్యుల దృష్టికి కూడా విన్నవించాలని శాసన సభ్యులను, నాయి బ్రాహ్మణులందరీ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్దఎత్తున నాయి బ్రాహ్మణులు హాజరయ్యారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



**భద్రాచలం అక్టోబర్ 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సత్రంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా కొత్త రామకృష్ణ, చెంచు సుబ్బారావు, ఎండూరి వీరభద్రం లను ఎన్నుకున్నారు. రానున్న కాలంలో సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఈనెల 16న ఆర్యవైశ్య వన సమారాధన ఘనంగా జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, ప్రభాకర్ గుప్తా, కంభంపాటి సురేష్, బండారి కృష్ణయ్య, యశోద నగేష్, పద్మనాభుని వాసు, రేపాక రాంబాబు, కొనిజర్ల ఉమా, కంభంపాటి సురేష్, చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కొదుమూరి శ్రీకాంత్, చిన్న రేపాక రాంబాబు, నాళ్ళ చందు తదితరులు పాల్గొన్నారు.

## లంకా సాగర్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన తహసీల్దార్



**పెనుబల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్అయిన లంకాసాగర్ ప్రాజెక్ట్ ను బుదవారం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పెనుబల్లి మండలంలో కురుస్తున్న వర్షాలకారణంగా ప్రాజెక్ట్ లొకి చేరే వరదఅంచనా,వరదల ప్రమాదాలకు ముందు జాగ్రత్త చర్య ల్లో బాగంగా ప్రాజెక్ట్ని పరిశీలించారు,ఈ సందర్బంగా ప్రాజెక్ట్ లొబుదవారం మధ్యాహ్నానికి గరిష్టస్థాయి 20అడుగులకు గాను, 15.6 అడుగుల నీటి మట్టం ఉందని తెలిపారు,

## బిల్డ్ నౌ ద్వారా ఆన్లైన్‌లో నిర్మాణ అనుమతులు పొందాలి

**కల్లూరు అక్టోబర్ 29 (జనంసాక్షి):** నూతనంగా ఏర్పడినకల్లూరు మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతుల కోసం ఆన్లైన్ లో "బిల్డ్ నౌ" వెబ్ సైట్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కల్లూరు మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 75 గజాలలోపు స్థలం లో, 2 అంతస్తుల వరకు నిర్మించే రెసిడెన్షియల్ భవనాలకు కేవలం ఒక్క రూపాయితో "ఇన్స్టంట్ రిజిస్ట్రేషన్ "విధానం లో ఎలాంటి ఇంజనీరింగ్ అవసరం లేకుండా తక్షణ మే అనుమతి వస్తుందని తెలిపారు 2000 సంవత్సరం ఆగస్టు 26వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ అయిన లింక్ డాక్యుమెంట్ గల దస్తావేజులు, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ఆన్ లైన్లో అప్లోడ్ చెయ్యాలి అన్నారు. 5 గజాల నుండి 598 గజాలలోపు స్థలం లో నిర్మించే 3 అంతస్తుల లోపు నివాస భవనాలకు ఎలాంటి ఇంజనీరింగ్ ప్లాన్ అవసరం లేదని చెప్పారు.. అన్ని వ్యాపార భవనాలకు, 3 అంతస్తుల దాటి నిర్మించే నివాస భవనాలకు, 598 గజాలు దాటిన స్థలాలలో నిర్మించే భవనాలకు మాత్రం ఇంజినీర్ ప్లాన్ అప్లోడ్ అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. 598 చదరపు గజాలకంటే తక్కువ వైశాల్యం గల స్థలం లో 2 అంతస్తుల లోపు నివాస భవనాలకు అప్లికేషన్ తో పాటు ఫీజు ఆన్లైన్ లో చెల్లిస్తే ఇన్స్టంట్ అప్రూవల్ విభాగంలో తక్షణ అనుమతి వస్తుంది. ఆ తరువాత మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి అన్ని కరెక్ట్ గా ఉంటే 21 రోజుల్లోపు ఫైనల్ అనుమతి ఇస్తారు. ఒక వేళ తిరస్కరణకు గురైతే మీరు చెల్లించిన రుసుము మీరు ఫీస్ చెల్లించిన బ్యాంకు అకౌంట్ కి ఆటోమేటిక్ గా జమ అవుతుందిఅన్నారుకమర్షియల్ భవనాలకు,598 చదరపు గజాలు దాటిన స్థలం లో నిర్మించే భవనాలకు, 3 అంతస్తుల దాటిన భవనాలకు మాత్రం సింగిల్ విండో విభాగం లో అధికారులు 21 రోజుల్లోపు క్షేత్ర పరిశీలన చేసి అన్నీ సవ్యంగా ఉంటే ఫీజు చెల్లించమని సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇస్తారు. అప్పుడు మాత్రమే ఫీజు చెల్లించాలి. 239 చదరపు గజాలు దాటిన స్థలంలో నిర్మించే నివాస భవనాలకు , 3 అంతస్తుల పైగా నిర్మించే నివాస భవనాలకు, అన్నీ కమర్షియల్ భవనాలకు 10% మోర్ట్గెజ్ చేయవలసి ఉందన్నారు .దరఖాస్తులను ఇంటి నుండి కానీ, మీ సేవ సెంటర్ నుండి కానీ పంపవచ్చు అనితెలిపారు. అనుమతుల కోసం దళారులను సంప్రదించ వద్దుఅని సూచించారు. దరఖాస్తు తో పాటు ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసిన దస్తావేజులు స్థలం రిజిస్ట్రేషన్ కాగితాలు, 2000 సంవత్సరం ఆగస్టు 26 లోపురిజిస్ట్రేషన్ చేయబడిన లింక్ డాక్యుమెంట్.మార్కెట్ వాల్యూ. కాఫీ ఎల్ఆర్ఎస్ కాపీ, జనవరి ఒకటవ తేదీ 2025 సంవత్సరం లోపు చెల్లించిన ఇంటి పన్ను రసీదు లేదా పాత పర్మిషన్ కాపీ.. ఇవి రెండూ లేకుంటే ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలి అని తెలిపారు. గృహ నిర్మాణ యజమానులు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయం లో సంప్రదించాలని తెలియజేశారు.

## మొంథా తుపాన్‌తో.. ప్రజలు అతలాకుతలం.!

### ○పొంగిపొర్లుతున్న వాగులు..వంకలు ○స్థంభించిన వాహన రాకపోకలు.. స్థంభించిన జనజీవనం



**పి.ఏ.పల్లి,అక్టోబర్ 29(జనంసాక్షి)** మొంథా తూఫాన్ ప్రభావంతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాలకు వాగులువంకలు పొంగి పోర్లి వాహన రాకపోకలు స్థంభించి పోయాయి. పి.ఏ.పల్లి-అంగడిపేట రహదారి గుండా కల్వర్టు వద్ద నీటి ప్రవాహంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. వరద వృద్ధుతి తగ్గు ముఖం పట్టిన తర్వాత గ్రామ పంచాయతీ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోని వెళ్లాలని ప్రజలకు, వాహనదారు లకు సూచించారు. భారీ వర్షానికి లింగమంతుల గుడి ప్రాంతం పూర్తిగా నీటిలో మునిగి పోయింది.

## మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు




**పి.ఏ.పల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట పి.ఏ.పల్లి, గుడిపల్లి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కొన్ని గ్రామాలు, చెరువులు, కుంటలు నిండు కుండాలా ఉన్నాయని,చెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. అదేవిధంగా మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనిం చాలని కోరారు. మీరు క్షేమంగా ఉండాలని, పోలీస్ ఉన్నది మీ కోస మేనని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

## సురేష్‌కు సాహితీ రత్న అవార్డు ప్రధానం



**మునగాల, అక్టోబర్ 29(జనంసాక్షి):** మండల పరిధిలోని ఆకుపాముల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న బచ్చలకూర సురేష్ కు మంగళవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో మంగళవారం జరిగిన చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సురేష్ కు సాహితీ రత్న అవార్డు -2025 ప్రధానం చేశారు. గతంలో బచ్చలకూర సురేష్ ఎన్నో రచనలు చేసి ఎన్నో పుస్తకాలు, ఎన్నో కవితలు, ఎన్నో పాటలు రాసి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. సురేష్ కు వచ్చిన అవార్డు కారణంగా పలువురు అభినందనలు తెలిపారు. బచ్చలకూర సురేష్ కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగపురంకు చెందిన వారు. ఈ కార్యక్రమంలో దేవి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, హైకోర్టు లాయర్ శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి మార్కెట్‌లో తడిసిన ధాన్యం రైతన్నలకు అపార నష్టం

### మార్కెట్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్



**చౌటుప్పల్ అక్టోబర్ 29(జనం సాక్షి)**
రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షం కారణంగా చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం పూర్తిగా తడిసి ముద్దైంది.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం రాశులు వర్షానికి తడిసిపోవడంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో సరైన మౌలిక సదుపాయాలు,తగినన్ని టార్పాలిన్ కవర్లు లేకపోవడంతోనే ధాన్యం తడిసిందని రైతులు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని, మార్కెట్ యార్డ్‌లోని పరిస్థితులను సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్ పరిశీలించారు. వర్షపు నీరు నిలిచిపోవడం వలన ధాన్యం ఇంకాస్త ఎక్కువ తడిసే ప్రమాదం ఉండటంతో, వర్షపు నీటిని తొలగించేందుకు జేసీబీ సహాయంతో మార్కెట్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తడిసిన ధాన్యం విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, మరిన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుతామని, మార్కెట్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివ కృష్ణ, రైతులు ఉప్పు వెంకటేశం, బాతరాజు మహేష్, కుర్నాల శివాజీ, ఢిల్లీ జాన్ రెడ్డి,చేవెళ్ల కిరణ్, అవనగంటి లింగస్వామి, ఎర్రగొని అలివేలు,పిట్టల శంకరయ్య తదితరులు ఉన్నారు.

## వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య




**మాడ్గులపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):**
గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ను దృష్టిలో ఎట్టుకొని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాడ్గుల పల్లి ఎస్ఐ డి.కృష్ణయ్య సూచించారు.బుధవారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో శిధిలావస్థలో ఉన్నటువంటి భవనాలు, చెట్లకింద ఎవ్వరు నివాసం ఉండవద్దని తెలిపారు మండలం లోని మూసి పరివాహక ప్రాంతాలైన చిరుమర్తి పోరెడ్డిగూడెం గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండి రైతులు వ్యవసాయ విద్యుత్ స్తంభాల వద్ద అప్రమ త్తంగా ఉండాలన్నారు.మూసి రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద వస్తునందున మూసి రిజర్వాయర్ గేటు తెరిచి నీటిని దిగువకు విడిచి పెట్టడం తో మూసి పరివవాహక ప్రజలు అప్రమ త్తంగా ఉండిపశువులనుఅటువైపువెళ్ళ కుండాచూసుకోవాలన్నారు .మండలంలో వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు జరిగిన వెంటనే 100 కాల్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వర్షాల కారణంగా జరిగే విపత్తులను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యం లో 24 గంటలపాటు సహాయసహకారాలుఅందించేందుకుఅందుబాటు లోఉంటామని ఆయన తెలిపారు.



## మోంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల, అక్టోబర్ 29(జనంసాక్షి):**
మండలం కొక్కిరేణి గ్రామంలో ఇటీవల కురిసిన మోంథా తుఫాన్ వల్ల పడిపోయిన వరి పంటను తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మునగాల మండలంతో పాటు వివిధ గ్రామాలలో కురుస్తున్న మోంథా తుఫాను వల్ల పత్తి రైతులకు, వరి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, దీనిని ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి వారికి నష్టపరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నిడిగొండ శంబయ, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, దాసరి నరేష్, ముంత రాములు, వీరబోయిన లింగయ్య, రావులపెంట వెంకన్న, ములకలపల్లి సైదులు, నాగరాజు, వట్టెపు చిన్నసైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలి

### ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
నేడు జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, డిగ్రీ, పీజీ విద్యాసంస్థలు, ప్రభుత్వ యూనివర్సిటీల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.విడతల వారీగా ఫీజు బకాయిలను చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల వివక్షత చూపుతుందన్నారు.పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని, తక్షణమే ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.నేడు జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, ఆకారపు సాయి, పొగాకు ప్రవీణ్, కడియం భారత్, మహ్మద్ అవేజ్,రాము తదితరులు పాల్గొన్నారు.

### హాలియాలో మొంథా తుఫాను ప్రభావం

# కూలిన భారీ వృక్షం..

### కమిషనర్ ఆదేశాలతో తొలగించిన మున్సిపల్ సిబ్బంది..

### అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు..

### మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి..



**హాలియా, అక్టోబర్ 29 జనం సాక్షి:**
మొంథా తుఫాను ప్రభావంతో హాలియా పట్టణ పరిధిలో బుధవారం భారీ వర్షాలు కురిశాయి. మూడవ వార్డులోని మదారిగూడెం రోడ్డుపై ఒక భారీ వృక్షం కూలిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి సంబంధిత మున్సిపల్ సిబ్బందికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు.సిబ్బంది వేగంగా స్పందించి కూలిన వృక్షాన్ని తొలగించి, రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించారు. కమిషనర్ పర్యవేక్షణలో మున్సిపల్ బృందాలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టాయి.తుఫాను కారణంగా ప్రమాదకర స్థితిలో ఉన్న శిథిలావస్థ గృహాలు గుర్తించేందుకు వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి గృహాలకు నోటీసులు ఇవ్వడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు మున్సిపల్ సిబ్బంది చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, గాలులు, వర్షాలు కొనసాగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండి రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు పాటించాలి అని మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి సూచించారు. అలాగే మున్సిపాలిటీకి చెందిన అత్యవసర విభాగాలు 24 గంటలపాటు సిద్ధంగా ఉంచబడ్డాయని.. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే చర్యలు తీసుకునేందుకు బృందాలు అప్రమత్తంగా ఉన్నాయని కమిషనర్ తెలిపారు.ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితి గమనించినపుడు వెంటనే మున్సిపల్ కార్యాలయానికి లేదా సెల్ నంబర్: 91547 85939కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పంట చేతికొచ్చే దశలో వర్షార్పణం!

### కోదాడ నియోజకవర్గం లో వేలాది ఎకరాల నీటి మునక..

### మరో రెండు రోజులు తుఫాను ఉ%శీ%టే మరింత నష్టం..

**కోదాడ, అక్టోబర్ 29 ,( జనం సాక్షి):**
ముంథా తుఫాను ప్రభావంతో కోదాడ నియోజకవర్గం లో కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె ,చిలుకూరు మండలాల్లో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. మరో 15 రోజుల్లో వరి కోత కొచ్చే పరిస్థితి. ఈ లోగా తుఫాను ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి వరి పంట నీట మునిగింది. మునుగుతున్న పంటను రైతులు రక్షించుకోలేని పరిస్థితులో నిస్తేజంగా చూడడం తప్ప ఏమి చేయలేకపోయారు. తెల్లవారి మునిగిన పంటను చూసి బోరును వినిపిస్తున్నారు. ఎకరాకు 20వేలకు పైగా పెట్టుబడి పెట్టి ఎరువులు వేసి పురుగుమందులు పిచికారి కొట్టి రక్షించుకున్న పంట నీట మునగడంతో నెత్తి నోరు బాదుకుంటున్నారు.. దీంతోపాటు నియోజకవర్గంలోని బలంగా వీచిన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలమట్టమయ్యాయి..ఇక కోదాడ పట్టణంలో శ్రీమన్నారాయణ కాలనీ లోతట్టు ప్రాంతంలో వరద నీరు చేరింది. వరద నీటిని ఇళ్లలోకి రాకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

గతేడాది జరిగిన పంట నష్టానికి ఇప్పటికీ అందని పరిహారం.

గత సంవత్సరం కురిసిన కుంభవృష్టి కి కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వేలాది ఎకరాల పంట నష్టం జరిగింది.దీంతోపాటు నడిగూడెం పరిధిలోని సాగర్ కాలువ గండిపడి కట్ట తెగటంతో ఆ మండలం తో పాటు అనంతగిరి మండలానికి చెందిన 500 ల ఎకరాల పంట నీట మునిగింది. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లిస్తామని నామమాత్రం గా కొందరికి పరిహారం చెల్లించిందని రైతన్న నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.పంట మునగడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు.. ప్రభుత్వం అధికారులతో అంచనా వేయించి నష్టపరి అని చెల్లించి ఆదుకోవాలనీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు...అన్నెం పాపిరెడ్డి అన్నారు.

.ఈసారైనా పంట నష్టం చెల్లించాలి.

బొల్లం మల్లయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యే కోదాడ.

.గతేడాది కురిసిన కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలో నష్టపోయిన వేలాది ఎకరాల పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదు.దీంతోపాటు నడిగూడెం మండలంలో సాగర్ కాలవ తెగి నడిగూడెం అనంతగిరి మండలాల్లో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పటికీ ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదు... ఈసారైనా పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనచేస్తాం.

## రెండు బైకులు డీ నవ వధువు మృతి



**గుర్రంపోడు, అక్టోబర్ 29, (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలోని శేషిలేడివాగు బ్రిడ్జిపై ప్రమాదం, రెండు బైకులు ఎదురుగా ఢీకొనడంతో చామలేడు గ్రామానికి చెందిన సిలువేరు నవీన్ (25),అతని భార్య అనుష (21) , వీళ్ళకి పది రోజుల క్రితమే ప్రేమ వివాహం జరిగింది .చామలేడు నుండి గుర్రంపోడు పోయే మార్గంలో శేషిలేటి వాగు బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న బైకు మలుపు తిప్పడంతో, రెండు బైకులు ఢీకొన్నాయి. బ్రిడ్జి పైనుంచి అనుష ఎగిరి వాగులో పడింది . వాగు ప్రవహిస్తునడంతో, ఆమె 15 నిమిషాల తర్వాత తేలడంతో, అక్కడ ఉన్న స్థానికులు ఆమెను బయటికి తీసుకొచ్చారు. కొన ఊపిరితో ఉండడంతో, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి, పరిస్థితి తీవ్రంగా ఉండడంతో ఇద్దరిని అంబులెన్స్ లో తరలించారు. ఆమె మార్గ మధ్యలో చనిపోయింది. అతని పరిస్థితి విషమంగా ఉంది.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,



## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశం నూతన మండల కమిటీ ఎన్నిక

**-తెలంగాణ రాష్ట్రం కుమ్మరి సంఘం**

**-మండల అధ్యక్షుడిగా సిలివేరు సైదులు**

**- గౌరవ అధ్యక్షులుగా చిలువేరు బిక్షం (లారీ)**

**-ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బిక్షపతి**



**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 29 ( జనం సాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల 10 గ్రామాల కమిటీల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో నూతన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షున్ని మండల కేంద్రానికి చెందిన సీలివేరు సైదులు ను తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అంజయ్య, జిల్లా గౌరవ మరియు అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కమిటీలు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా మండల గౌరవ అధ్యక్షులుగా చిలివేరూ బిక్షం (లారీ), ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బిక్షపతి, కోశాధికారి కొత్తపల్లి యాదయ్య ఉపాధ్యక్షులుగా చిలువేరు యాదయ్య, నడికుడి నరసింహ, గుడిపల్లి శ్రీను, వృత్తి విభాగం మండల అధ్యక్షులు గా చిలువేరు లింగస్వామి కార్యదర్శి ముడిదొడ్డి మహేశ్, సిలివేరు స్వామి లను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కుమ్మర సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కుమ్మరి వాళ్లకు అందాల్సినటువంటి హక్కుల గురించి పోరాడుతానని మాకు అందాల్సి నటువంటి సంక్షేమ పథకాలని కుమ్మరులకు అందే విధంగా ప్రయత్నం చేస్తానని అదేవిధంగా మండలంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజు, అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్, కోశాధికారి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్, వృతి విభాగ అధ్యక్షులు చెన్నగారి కృష్ణ, తెలంగాణ బిక్షం, వెంకటేష్ వెంకులు, నరసింహ కృష్ణ,శంకర్ రాజు, ఆయా గ్రామాల కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కారణంగా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**భువనగిరి ,అక్టోబర్ 29 (జనం సాక్షి)** భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ తుఫాన్ వర్షం కారణంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని కోరారు . వృత్తిపరంగా వార్త సేకరణలో భాగంగా బైక్ లపై, కార్ల ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనుకోకుండా ఏదైనా జరిగితే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు.జర్నలిస్టులు తుఫాన్ తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించి వార్తలు అందించే విధంగా ఉండాలని కోరారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు జరిగితే ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## మోంథా తుఫాన్ కు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు బచ్చలకూర స్వరాజ్యం**

**మునగాల, అక్టోబర్ 29(జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న మోంథా తుఫాన్ తాకిడికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేలమర్రి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంటల పరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి, వరి పంటలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. రైతులు ఇప్పటికే పత్తి పంటకు వరి పంటకు ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కోత దశలో ఉండగా తుఫాన్ తీవ్రత రూపం దాల్చడంతో తీవ్రమైన పంట నష్టాన్ని చవి చూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని, పంటల నష్టపోయిన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని, రైతులపై అప్పుల భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మామిడి గోపయ్య,జడిగల సైదులు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## అకాలవర్షాలకు ఆగమైనరైతాంగాన్ని ఆదుకోవాలి

**రైతుసంఘంజిల్లాఅధ్యక్షులు వీరేపల్లి.వెంకటేశ్వర్లు**

**వేములపల్లి అక్టోబర్ 29 (జనంసాక్షి):** వేములపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షాల కారణంగా నేలవాలిన పంటపొలా లను బుధవారం రైతుసంఘం సిపిఐ ఎం పార్టీ నాయకుల బృందం పరిశీలించారు. ఈ సందర్భం గారైతుసంఘంజిల్లాఅధ్యక్షుడువీరేపల్లి.వెంకటేశ్వర్లుమాట్లాడుతూ వేములపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం తుఫాను తాకిడికి రైతాంగం సాగుచేసిన వరి పొలాలు 80 శాతం వరి పంటలు నేలకొరకడం జరిగిందన్నారు. దీంతో రైతాంగం పూర్తిగా పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేక నష్ట పోవటం జరిగిందన్నారు.కుటుంబంలోచేతుకొచ్చిన కొడుకు నేల కొరికితే ఆ కుటుంబానికి ఎంత బాధ ఉంటుందో అలాగే 10 రోజులలో పొలం కోతకు వచ్చినటువంటి పొలాలుఅకాలవర్షానికినేలమట్టం కావడంతో అదే బాధతో ఉన్నారన్నారు. రైతాంగం పంట పండించడానికి ముందు యూరియా దొరకక చాలా ఇక్కట్లు పడి తెచ్చుకున్న పరిస్థితి ఉన్నదని చేతికొచ్చిన పంట నేలపాలయ్యేసరికి పూర్తిగా రైతాంగం కంటనీరు పెట్టుకొని వలవల ఏడుస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలురైతులను ఆదుకోవటానికి ముందుకు వచ్చి రైతు వారిగా మండల వ్యాప్తంగా సర్వే చేయించి వంట సంభవించిన రైతులకు ఎకరం ఒక్కంటికి 30వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలన్నారు .బ్యాంకులలో తీసుకున్నటువంటి క్రాప్ లోను పూర్తిగా మాఫీ చేయాలని అలా చేసినప్పుడే నష్టపోయిన రైతుని ఆదుకున్నట్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి సిపిఎం పార్టీ మండల నాయకులు అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని రెడ్డి మాధవి పుట్టరేనయా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ రైతులు సైదులు అని రెడ్డి వెంకట్ రెడ్డి మోదుగు భూపతిరెడ్డి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట- దంతాలపల్లి రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**నిత్యం రద్దీగా ఉండే కుడకుడ రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి నాలుగు లైన్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో క్రికెట్ అకాడమీ ముందు గుంతలు పడ్డ రోడ్డు దగ్గర ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ రోడ్డుపై పడిన గుంతలను తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తున్నారని,దీనికి శాశ్వత పరిష్కారంను అధికారులు చూపలేకపోతున్నారని అన్నారు.గతంలో అనేక సార్లు తమ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డుపై ధర్నా నిర్వహించగా, తాత్కాలిక మరమ్మతులు చేశారు కానీ గుంతలు పూడ్చిన రెండు రోజులకే మరలా గుంతలు పడి వాహనదారులు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇంత రద్దీగా ఉన్న రోడ్డుని నిర్లక్ష్యం చేస్తూ, జనాలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు.ఈ రోడ్డు గుంటలు పడి ఇరుకుగా ఉండటం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చి మరమత్తులు చేపట్టాలన్నారు.సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి దంతాలపల్లి వరకు ఉన్న రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు ఐతరాజు వెంకన్న,పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, గౌరమ్మ,విన్ను,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.





## జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### కేజీబీవీలో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం

**కారేపల్లి, అక్టోబర్29(జనంసాక్షి) :**
విద్యార్థులు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపోదించుకోవాలని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం కారేపల్లి కస్తూర్భాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇన్స్పైర్ అండ్ ఇగ్నిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయం పాలన ఎంతో అవసరమన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగ వచ్చున్నారు. మోటీవెటర్లు డీ.రంజీత్, డీ.సుధాకర్‌లు మాట్లాడుతూ పాజిటీవ్ థింకింగ్, టైం మేనేజ్‌మంట్, లక్ష్య నిర్ధేశం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఉపాధ్యాయులు జీ.అన్నపూర్ణ, బీ.రమ, బీ.వసంత, ఎండీ.షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## జమిలి కుటుంబాన్నికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**కారేపల్లి, అక్టోబర్29(జనంసాక్షి) :**
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి మూడ్ జమిలి ఇటివల ఉసిరికాయలపల్లిలో మృతి చెందటంతో జమిలి కుటుంబాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గురువారం పరామర్శించారు. జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబసభ్యులైన మొదటి కుమారుడు మూడ్ శోభన్‌ను రెండో కుమారుడు ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్, కోడలు మాజీ ఎంపీటీసీ మూడ్ జ్యోతి, చిన్న కుమారుడు రవిలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ పాండ్యా నాయక్ , పెద్దబోయిన ఉమాశంకర్, భాగం రూప నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్, బానోత్ బన్సీలాల్, బానోత్ పద్మా రాందాస్, బానోత్ పద్మా మోహన్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్ నాయక్, భూక్యా మోతిలాల్, వాంకుడోత్ హనుమంతు, భూక్యా ప్రసాద్, జల సాంబ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు

**కారేపల్లి, అక్టోబర్29(జనంసాక్షి) :**
తుఫాన్‌తో గురువారం కారేపల్లి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. గాలితో కూడిన వర్షం రావటంతో చెట్లు విరిగటం, విద్యుత్ స్తంభాలు పడిపోవటం జరిగింది. పోలంపల్లిలో పెద్దచింత చెట్టు కూలి విద్యుత్ వైర్లపై పడింది. దీంతో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. గ్రామంలో అంధకారం చోటుచేసుకుంది. మాదారం పెద్దచెరువుకు కుంట నుండి వచ్చే వరద నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండటంతో రహదారి గుంటలు పడటంతో పాటు పక్క ఉన్న పంట పోలాలు మేటవారాయి.



## నేడు జమిలి సంస్మరణ సభకు సీపీఐ(ఎం) నేతలు రాక

**కారేపల్లి, అక్టోబర్29(జనంసాక్షి) :**
తెలంగాణరాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి మూడ్ జమిలి సంస్మరణ కార్యక్రమం గురువారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో జరగనుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర తెలిపారు. ఈ సందర్బంగా జరిగే సంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు నరేంద్ర తెలిపారు.

## మృతురాలి అంత్యక్రియలకు జనయేత్రి ఫౌండేషన్ చేయూత

### తక్షణ సహాయంగా రూ 5000 నగదు అందజేత



మాడ్గులపల్లి అక్టోబర్ 29 (జనంసాక్షి): ఆ వ ద న మ యం లో అ వ న్న వ ా న్త ం అందించి వేలాది మందికి చేయూత నందిస్తూ సామాజిక సవాకార్యక్రమాలలో తనకు తానే సాటి అని చాటుతున్న జననేత్రి ఫౌండేషన్ మరో మారు దాతృత్వాన్ని చాటి మహిళ అంతిమ దహన సంస్కారాల నిమిత్తం అవసరమైన ఆర్థిక సాయం అందించి ఆసరాగా నిలిచింది. బొడ్డుపల్లి పద్మ అనే మహిళ తనభర్తతోగొడవపడికుమారుడితో అద్దె ఇంట్లో ఉంటూ కుమారుడిని పోషిస్తుంది. గత ఎడాది తన కుమారుని మృతితో ఒంటరి జీవితంగడుపుతుంది.బొడ్డుపల్లి పద్మ మంగళవారంరాత్రి తను అద్దెకు ఉంటున్న నివాసంలో ఉరి వేసుకునిఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. దహన సంస్కారాలనిమిత్తంమృతురాలిచెల్లెలువిజయలక్ష్మి జనయేత్రీ ఫౌండేషన్ ను సంప్రదించగాతక్షణమే స్పందించిన జననేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్ ఫౌండేషన్ సభ్యులతో సంప్రదించి బొడ్డుపల్లి పద్మ దహన సంస్కారాల నిమిత్తం బుధవారం నల్లగొండ పట్టణానికి చెందిన జనయేత్రి ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ ,గాదె నరసింహ, ల ద్వారా రూ . 5000 రూపాయలు తక్షణ సహాయంగా అందజేశారు. ఆపద సమయంలోఅడిగిన వెంటనే అప్పన్న హస్తం అందించి ఆర్థిక సాయం చేసి ఆదుకున్న జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మునీర్ అహ్మద్ షరీఫ్ తోపాటు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సీజేఐ పై జరిగిన దాడికి నిరసన... ఎమ్మార్పీఎస్ మహాధర్నా

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నలగొండ,అక్టోబర్ 29 (జనం సాక్షి)
సీజేఐ పై జరిగిన దాడికి నిరసన హైదరాబాద్ లో నవంబర్ 1న మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెప్పుతో దాడి చేస్తే చట్టాలు ఎందుకు మౌనంగా ఉన్నాయన్నారు.దాడికి పాల్పడిన వారికి శిక్షలు ఉండవా కేసు ఎందుకు నమోదు చేయలేదని, సుమోటో గా ఎందుకు తీసుకోలేదని,మానవ హక్కుల సంఘాలు ఏం చేస్తున్నాయని అన్నారు.వారికి చట్టాలు వర్తించవా రాజ్యాంగానికి లోబడి ఏదైనా సమస్య ఉత్పన్నమైతే పరిష్కారం కోసం పని చేద్దాం.ఈ దాడి దేశ పౌరులందరినీ ఆగ్రహానికి గురిచేసిందని చెప్పారు.ఈ దాడిని యావత్ భారతదేశం మొత్తం ఖండించిందన్నారు.సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కర్గీ తో పాటు జాతీయస్థాయి నాయకులు ఈ దాడిని ఖండించారని గుర్తు చేశారు.న్యాయవ్యవస్థలో చట్టాలకు లోబడి ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణ ను 2004లో సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, అదే సుప్రీంకోర్టు 2024లో తీర్పు ఇచ్చిందని,సాంకేతిక లోపాలున్న పరిష్కారానికి 20 సంవత్సలు పట్టిన విజయం సాధించామన్నారు. చీఫ్ జస్టిస్ చేసిన తప్పేంటి అని చీఫ్ జస్టిస్ దళితుడు కాకపోతే ఈ దాడి జరిగేది కాదని ఆయన అన్నారు.చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి న్యాయవ్యవస్థకి మాయని మచ్చ అని రాజ్యాంగంలో ప్రధాన వ్యవస్థల్లో న్యాయవ్యవస్థ ప్రధానమైనదని,రాజ్యాంగంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు.సుప్రీంకోర్టులోనే దాడి జరిగితే దళితులకు ఎక్కడ భద్రత,రక్షణ ఎక్కడని ప్రశ్నించారు.ఈ అనాగరిక చర్యను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని హెచ్చరించారు. చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్లో జరిగే మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవింద్ నరేష్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ జాతి అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఉద్యోగ సంఘాల నాయకులు మల్లెపాక వెంకన్న సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ, కురుమే స్వామి మాదిగ,ఉరపాటి కలమ్మ మాదిగ పూలే యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో సీనియర్ న్యాయవాది డపుకు మల్లయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జస్టిస్ గవాయ్ అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవి బాధ్యతలు చేపట్టారని అన్నారు.అటువంటి వ్యక్తిపై దాడి చేయడం అమానుషమని అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని అన్ని రాజకీయ పక్షాలు ఖండించాయి తప్ప ఏ ఒక్కరు కూడా నిరసన కార్యక్రమం చేపట్టలేదని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ఇటువంటి సంఘటన జరిగినప్పుడు పోలీసులు వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాలు,ఉద్యమకారులు, న్యాయవాదులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు సుంకర లింగయ్య, సుంకరబోయిన రాజు, దావుల వరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫివుల్లా, ఫరిదుద్దిన్, నూకల సుదర్శన్ రెడ్డి, వసంత సత్యనారాయణ పిళ్లై,ఎమ్మార్పీస్, ఎంఎస్పి సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, రెబల్ శ్రీను, ఎర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.